# ఎడాప్షన్

గుమ్మా ప్రసన్నకుమార్

అబద్ధాలకి నగలతో అలంకరించిన రోజులకు నేను బలైపోయాను.

నా బొమ్మను చేసిన వాళ్ళమీదకన్నా నన్ను వాళ్ళకి కుంతిలా అందజేసిన వాళ్ళంటే నాకుకోపం.

తమ చేతకానితనానికి ప్రతినిధిగా నన్ను పంప డం జుగుప్స కలిగించే సంఘటన.

అవును.

మనిషికి మనసుకూ ఇనుపతలుపులుండే మను షుల దగ్గర—

నే నేమైపోవాలి?

మమతనీ, కళ్ళనీళ్ళనీ అమ్మ మనసులో దాచు కుని ధైర్యం నటించడం ఎంత తేలిక?

ఎవరికి ఎవరు ఉపకారం చేసుకున్నట్లు?

జీవితానికి దూరంగా ఇష్టానికి సుదూరంగా కొత్తమనసుల దగ్గర—

'బాబూ చీకట్లో ఏం చేస్తున్నావురా?'

'లైటు వెలిగించి చూడరాదూ?' కనంతా ఆ మూడు మాటలలో. భవిష్యత్తుని అంజనంవేసి చూపించే వెలుగురేఖలాంటి కాంతి. కటికనిజం చేరు వయితే అనుభవించడానికి ధైర్యంలేక నేను.

'అన్నం తినవా నాన్నా?'

'పెట్టు వస్తున్నాను.'

'పెట్టమ్మా అనాలిరా' ఎన్నాళ్ళందుకు ద్రుతతచేరు కున్నాంరా బాబూ అన్నట్లు ఆకళ్ళు, ఆకళ్ళల్లోని వినుగులో నా కెంతో ఆనందం.

మనిషిలో స్వార్థంతోపాటు సెల్ఫ్ పిటీ.

... ... ...

నాన్నగారికి వచ్చే నలభైరూపాయల లోనూ ముగ్గురు అక్కలూ, నేనూ ఇద్దరు తమ్ముళ్లూ ఎలా గడపాలి?

కనీస అవసరాలు తీర్చుకోలేని ఈరోజుల్లో ఛాదస్తపు కుటుంబాలలో కుటుంబ నియంత్రణం మహాపాపం.

కానీ,

పిల్లల్ని కని వాళ్లని జీవితాంతం నరకమనుభ వించమనడం మాత్రం పుణ్యాలలోకే వస్తుంది.

పరిస్థితులకూ, ప్రభావాలకూ లొంగిపోయిన జీవితం మార్పును సహజంగా కోరుతుందా?

'మా యింట్లో ఎంచక్కా జిలేబీలుంటాయి.'

పాకహోటల్లో బెంచీకింద దొరికిన ఎర్రని, తియ్యని ముక్కని జిలేబీఅంటారని తెలిసినపుడు.

దాన్ని మరోసారి తిందామని ప్రయత్నించి విసుగెత్తి కోరికను చంపుకుంటున్నప్పుడు.

ఆశలను అనుభూతులుగా మార్చుకుంటున్న క్షణంలో ప్రలోభం ఎంత బాగా పనిచేస్తుంది?

చేదు జీవితానికి అలవాటుపడిన హృదయానికి తీపిగాలి!

'నిజంగా ఇష్టంవచ్చినన్ని తినచ్చు.'

'మరి నన్ను అమ్మా అనిపిలుస్తావా? మాయింటి

అమ్మ వేపు ఆశ్చర్యంగా చూశాను.

అమ్మ – నిజంగా మొహం తిప్పుకుందా?

'ఏం పిలుస్తావా?'

'అమ్మ అక్కడ ఉందికదా ?' - ఆశ్చర్యంగా అన్నాక,

అమ్మ మొహంతప్పుకుని పారిపోదం చూశాక కూడా ఎరగని మనసుతో రాజీపడ్డానా?

తాత్కాలికంగా తొందరచేసిన ఇష్టానికిమొగ్గి—

అంచనాల ఆవలి పరిధికి వెళ్ళి—

జీవితాన్ని పూలమధ్య ఇరికించి—

జిలేబీ వాతావరణంలో బతకడంకోసం ఊసర వెళ్లి కాక తప్పలేదు.

ముట్టుకోడానికికూడా అర్హతలేదనుకున్న నేను టెర్లిన్ దుస్తులలో...

'ఇవన్నీ నీకే' అని చెప్పిన కొత్తమ్మవంక ఆశ్చర్యంగా చూస్తే—

'అవును. ఇవన్నీ నీవే' గొంతులో జంతువును మచ్చిక చేసుకోడానికి, అనువైనచోట ఒకే వేటు వేయడానికి అనువైన శబ్దంతో.

అందులో ఒక చొక్కాతీసి 'ఇది తమ్ముడికి బాగుంటుంది'

మనసులోని మాట పైకనేసే తొందరపాటు దరిద్రం.

దరిద్రం తొందరపాటు అన్నదమ్ములా?

'తప్పు అలా అనకూడదు. మరొకరికి ఇవ్వకూడదు.'

అవునని తలతిప్పినపుడు.

తమ్ముడి లాల్చీకి, నాలాల్చీకి తేడాతెలియని వారాలేనిరోజుల్లోంచి ఒక్కసారి ఎలామారిపోయాను. ప్రలోభం అనే ఇన్‌స్టింక్ట్ యొక్క పవరు పెరిగిందా?

టెర్లిన్ దుస్తులలో,

తమ్ముడి చింకిలాల్చీ తొడుక్కున్నప్పటి సంతృప్తి లేదేం?

జిలేబీ,

పాకహోటల్లో బెంచీకింద దొరికిన జిలేబీ ముక్కలా లేదేం?

తియ్యగా మొహంమొత్తే తీపిలో—

'ఇంటికెళ్ళి'పోదాం అనుకునే రోజులలో ఓరోజు అమలుపరచినపుడు,

ఇంటిదగ్గర—

నూకలన్నం చప్పగా ఉందేం?

తమ్ముడి చింకిచొక్కాకి మరీఅంత పెద్దకన్నం ఉందేం?

పోపులడబ్బాలోంచి అమ్మ తీసిఇచ్చిన ఐదు పైసల బిళ్ళ కొత్తమ్మ తనకోసం రోజూ వెచ్చించే దాంట్లో నూరోవంతు లేదేం?

*With best compliments from :*

Tel. No. 61066

**Ms. ATUL INDUSTRIES**

**Chikkadpalli. Hyderabad.**